నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు ఈ నెల 24న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యథావిధిగా నిర్వహిస్తామని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయిలో సమస్యలు ఉన్న అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తామని అన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన రసీదులను తీసుకురావాలని సూచించారు. కేవలం జిల్లా స్థాయి సమస్యలకు మాత్రమే జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమర్పించి పరిష్కార మార్గాలు కోరాలని ఆయన స్పష్టం చేశారు.

వైద్య కళాశాలల ప్రయివేటీకరణ తగదు

- వైద్యం, విద్య ఉచితంగా అందించాలి లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం
- మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రయివేటు పరం చేయడం తగదని మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం జిల్లాలో పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ మెడికల్ కాలేజీ ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో అమలాపురం యుటిఎఫ్ హోమ్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ కో-కన్వీనర్ వల్లూరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్‌షిప్ పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేస్తే వైద్య విద్య పూర్తిగా కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వెళ తుందన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు వైద్య సౌకర్యం అందని ద్రాక్షలా మారిపోతుందని అన్నారు. ఈ రాష్ట్రంలో ఇప్పటికే పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ అండతో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని ఆయన అన్నారు. జైభీంరావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య విద్య దూరం చేయడం కోసమే మెడికల్ కాలేజీల ప్రయివేటుపరం చేస్తోందని అన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారిపోతుందన్నారు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలు ప్రభుత్వ హయాంలో చేపట్టబడిన అన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రయివేటు పరంచేయడానికి మొగ్గు చూపడం బాధాకరమని అన్నారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రయివేటు పరం చేయడంతో పాటు ప్రజారోగ్యాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న 17 మెడికల్ కాలేజీలో 10 మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. వైద్య విద్యను ప్రయివేటు పరం చేస్తే ఫీజులు గణనీయంగా పెరుగుతుతాయన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ కో-కన్వీనర్ కొవిది వినయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రయివేటు సంస్థలకు మెడికల్ కళాశాలలు అప్పగిస్తే లాభాపేక్షతో పనిచేస్తాయని పేర్కొన్నారు. దీని వల్ల నిరుపేద విద్యార్థులకు అవకాశాలు తగ్గుతాయని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రం నుంచి చాలా మంది విద్యార్థులు నీట్‌లో సీట్లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకప్పుడు 2,360 సీట్లు ఉంటే ఈ కొత్త కాలేజీల వల్ల ఆ సంఖ్య 4910కి పెరుగుతుందన్నారు. దానివల్ల మరో 2500 విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. అయితే మెడికల్ కాలేజీలను ప్రయివేటుకు ఇవ్వడం వల్ల చాలా మంది విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య విద్య, ప్రజారోగ్యంతో రాజకీయాలు చేయడాన్ని విమర్శించారు. మెడికల్ కాలేజీల ప్రయివేటు పరం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. తొలుత అమలాపురం కామనగరువు స్థానిక రంగాపురంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను నాయకులు సందర్శించారు. దాదాపు 50 శాతం పూర్తయిన మెడికల్ కళాశాలను పూర్తి చేయకుండా ప్రభుత్వం ప్రయివేటు పరం చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, సిఐటియు కార్యదర్శి ఎస్.బలరాం, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీరావు, సిపి.ఐ రాష్ట్ర నాయకులు కె.సత్తిబాబు, పరిశ్రమల శాఖ పూర్వ అడిషనల్ డైరెక్టర్ ఎ.వి.పటేల్, మాజీ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బివిస్.మల్లేశ్వరరావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, ఎపి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కామన ప్రభాకరరావు, దళిత నాయకులు పెయ్యల పరశురాముడు,మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమర్తి రవి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు డి.వి.రాఘవులు, డిబిఎంఎస్ జాతీయ కార్యదర్శి కొంకి రాజామణి, ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు, దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు

రంగాపురంలో మెడికల్ కాలేజీ నిర్మాణాలు పరిశీలిస్తున్న నాయకులు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయమని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ప్రభుత్వ విప్, శాసన సభ్యుడు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని గేదెల్లంక గ్రామంలో రూ. 1.84 కోట్ల వ్యయంతో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న పుష్కరం ఘాట్ కు వెళ్లే పంచాయతీ రాజ్ రోడ్డుకు భూమి పూజ చేశారు. అనంతరం నగర పంచాయతీ పరిధిలో అంబేడ్కర్ నగర్ నందు రూ.98.50లక్షల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీ హరీష్, ఎమ్మెల్యే సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమా నికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, చెల్లి అశోక్, గుత్తుల సాయి, దాట్ల పట్టిరాజ్, గోలకోటి దొరబాబు, కట్ట సత్తిబాబు, అడబాల సతీష్ కుమార్, పొద్దోకు బాలు, పంచాయతీరాజ్ డిఇ కె.శ్రీనివాస్, నగర పంచాయతీ కమిషనర్ రవితేజ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ, ఎంఎల్ఎ

తుపాను బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

కాట్రేనికోన: మొంథా తుపాను కారణంగా మండల పరిధిలోని పల్లం గ్రామంలో సముద్రపు బ్యాక్‌వాటర్ ఇళ్లలోకి చేరి అనేక కుటుంబాలు నష్టపోయాయి. బాధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎంపీ గంటి హరీష్ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. పల్లంలో2685 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.1000 చొప్పున రూ.26. 85లక్షలు ప్రభుత్వ పరంగా మంజూరు అయిందని తహశీల్దార్ రవి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి సుబ్బరాజు, సర్పంచ్ చెల్లి సురేష్, ఆక్వా బోర్డ్ రాష్ట్ర డైరెక్టర్ విత్తనాల నాగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ విభాగంలో 9వ జాతీయ అవార్డు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

జిల్లా ఏర్పడిన తరువాత సైన్స్ విభాగంలో వరుసగా తొమ్మిదో జాతీయ అవార్డు సాధించామని జిల్లా సైన్స్ అధికారి జివిఎస్. సుబ్రహ్మణ్యం ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మధ్యప్రదేశ్ లోని భోపాల్ నందు ఇటీవల నిర్వహించిన 52వ రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రం నుంచి ఆరు ప్రాజెక్టులు జాతీయస్థాయికి ఎంపికయ్యాయని అన్నారు. జిల్లా నుంచి ఎంపికైన ఇజి మెషిన్ టూల్ ప్రాజెక్టు అత్యధిక ప్రశంసలను పొందిదన్నారు. ఈ ప్రాజెక్టును కేంద్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్, న్యూఢిల్లీ దినేశ్ ప్రసాద్ సక్లాని, యువజన సేవలు, క్రీడాశాఖ మంత్రి విశ్వాస కైలాస్ సారంగలు పరిశీలించారని అన్నారు. ఈ సందర్భంగా డిఇఒ డాక్టర్ ఎస్‌కె. సలీం బాషా, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష, డిప్యూటీ కలెక్టర్ జి.మమ్మీ తదితరలు అభినందనలు తెలిపారని అన్నారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు గైడ్ చేసిన పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సేవలను అందరూ అభినందించారన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు పలువురి ఎంపిక

పజాశక్తి - అమలాపురం

హెల్త్, ఫిట్నెస్ జిమ్ లైఫ్ మెంబర్ గారపాటి చంద్రశేఖర్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆదివారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచి చదువుతో పాటు క్రీడల్లో కూడా శిక్షణ పొందడం వలన క్రమశిక్షణతో ఉన్నత ఆశయాలను సాధించవచ్చునని అన్నారు. ఇటీవల ఇందుపల్లి హైస్కూల్లో అండర్-17 పవర్ లిఫ్టింగ్ టీమ్ ఎంపికలు జరిగాయి. కార్యక్రమంలో ఎంవి.సముద్రం, ఎం.ప్రతాప్, వై.పల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారి చిత్రపటంతో సిఎస్ కె.విజయానంద్

అయినవిల్లి విఘ్నేశ్వరుని దర్శించుకున్న సిఎస్

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, సురేష్ శర్మ అర్చక స్వాములు సిఎస్‌కు ఆశీర్వచనం పలికారు. ఆయన వెంట కలెక్టర్లు ఆర్.మహేష్ కుమార్, కీర్తి చేకూరి, జిల్లా ఎస్పి రాహుల్ మీనా ఉన్నారు. దేవస్థానం పురోహితులు, ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు తొలుత సిఎస్ విజయానంద్, కలెక్టర్లు ఎస్‌పికి పూర్ణకుంభంతో ఘనంగా స్వా గతం పలి కారు. కార్యక్రమంలో డిఎస్‌పి సుంకర మురళీ మోహన్, తహశీల్దార్ సిహెచ్.విద్యాపతి, ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణ రాజు గ్రామ సర్పంచ్ కాకర శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు.

కబడ్డీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - కొత్తపేట

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గంటి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థి ఆర్.సత్య సాయి ప్రవీణ్ ఎంపికైనట్లు హెచ్‌ఎం అక్కిరెడ్డి వెంకటేశ్వర రావు తెలిపారు. విద్యార్థి సాయి ప్రవీణ్‌ను సర్పంచ్ సాగి బంగార్రాజు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ సిహెచ్.హంసలేఖ తదితరులు అభినందించారు.

కార్టూ'నిజం'

60వ సారి...
ఇండియా-పాక్ యుద్ధాన్ని తానే ఆపానన్న ట్రంప్

వాడపల్లిలో అందుబాటులోకి 108 సేవలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవిధంగా ఆదివారం 108 వాహనాన్ని ఏర్పాటుచేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని వసతులతో నూతన టెక్నాలజీతో ఏర్పాటైన ఈ వాహనాన్ని ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటైంది. దేవస్థానంలో ఇప్పటికే ప్రతి శనివారం ప్రముఖ వైద్యాధికారులతో వైద్య శిబిరం నిర్వహించి ఆలయానికి వచ్చే యాత్రికులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి శనివారం లక్షకు పైగా వస్తున్న దృష్ట్యా యాత్రికులకు ఏదైనా ఆపద సంభవిస్తే మెరుగైన వైద్యం కోసం 108 వాహనాన్ని ఏర్పాటు చేశారు. శనివారమే కాకుండా ప్రతిరోజూ10వేల పైబడి యాత్రికులు స్వామివారిని దర్శించుకునానికి వస్తున్నారు.యాత్రికులు ఎవరైనా ప్రమాదవశాత్తు ప్రాణాపాయస్థితిలోకి వెళ్లినా, ఈ అంబులెన్స్ లో ఇజిజి వెంటిలేటర్, ఆక్సిజన్, బిపి, షుగర్ గుండెకు సంబంధించిన వైద్యం కూడా అందుబాటులో ఉంటుంది. అంబులెన్స్‌లో అన్ని సౌకర్యాలతో పాటు టెక్నీషియన్ కూడా అందుబాటులో ఉంటారు. ఎవరికైనా ఆపద సంభవిస్తే అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించి సమయంలో ప్రత్యేక వైద్య నిపుణులు ఫోన్లో అందుబాటులో ఉంటారు. ప్రతి రోజూ 24 గంటలూ ఈ అంబులెన్స్ సిద్ధంగా ఉంటుంది. దేవస్థానానికి ఆలయ అధికారులు అంబులెన్స్ కావాలని కోరిన వెంటనే అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి, డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

వ్యాధులపై నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి - ఆలమూరు

మానవ శరీరంలో ముఖ్య భాగాలైన నరాలు, మెదడు, వెన్నెముకకు సంబంధించిన వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దని న్యూరో వైద్యులు యస్‌జె.బాల పరమే శ్వరరావు సూచించారు. సమస్య మొదల వగానే వైద్యులను సంప్రదించడం ద్వారా పరిష్కారం సాధ్యమన్నారు. కొత్తూరు సెంటర్ ఎస్‌జెఆర్ కళ్యాణ మండపంలో రాజ మహేంద్రవరం సిటీ న్యూరో కేర్, సందీప్ ఐ క్లినిక్‌ల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. చుట్టుప్రక్కల పది గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. దీంతో వైద్యులు ఉచితంగా వైద్యపరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు అందిస్తున్న న్యూరో సర్జన్ బాల పరమేశ్వరరావును నాయకులు ఈదల సత్తిబాబు, వంటిపల్లి పాపారావు, సలాది నాగేశ్వరరావు, ఈదల నల్లబాబు, నామాల వెంకటేష్, ఎలుగుబంటి సాయి బాబు, నడిపల్లి వెంకటేశ్వరావు, భావన శ్రీనివాస్, వైట్ల శేషుబాబు, వట్టికూటి సతీష్ తదితరులు అభినందించి ఘనంగా సత్కరించారు.

న్యూరో సర్జన్ బాలను అభినందిస్తున్న నేతలు

చేనేత పరిశ్రమను ప్రభుత్వాలు ఆదుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

చేనేత పరిశ్రమను ప్రభుత్వాలు ఆదుకోవాలని రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అన్నారు. రాష్ట్ర చేనేత కులాల సమైఖ్య ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం పంపన రామకృష్ణ అధ్యక్షతన కాకినాడలో ఆదివారం జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి చేనేత నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాట్లాడుతూ రాజకీయ పార్టీల కు అతీతంగా చేనేతలందరూ ఐకమత్యంగా ఉండి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఆప్కో, చేనేతను రక్షించుకోవాలన్నారు. చేనేత పరిశ్రమ కు పుంరుజ్జీవం పోయాలని, దీని కోసం రాష్ట్ర చేనేత కులాల సమాఖ్య తీసుకునే భవిష్యత్ కార్యాచరణకు తమ పూర్తి మద్దత్తు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్రమ ను పరిరక్షించుకోవడం చేనేత కులాల తక్షణ కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర్ల శ్రీకృష్ణ, ముప్పన వీర్రాజు, అందే జగదీష్, కర్రా రవి, చింతా వీరభద్రేశ్వర రావు తదితర రాష్ట్ర చేనేత నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వూటుకూరి సుబ్రహ్మణ్యం

ప్రమాదం అంచున ప్రయాణం

చాలీచాలని బస్సుల్లో విద్యార్థుల ఇక్కట్లు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించినప్పటి నుంచి విద్యార్థులకు బస్సుల్లో ప్రయాణించటం ఒక సవాల్ గా మారింది. ఉదయం, సాయంత్రం బస్సుల్లో మహిళలు అధిక శాతం ప్రయాణించడంతో విద్యార్థులు బస్సుల్లో ప్రయాణించి సమయానికి స్కూలుకు చేరుకోలేక పోతున్నారు. ఇక రాత్రి సమయంలోను బస్సులు రద్దీగా ఉండటంతో ఇంటికి వెళ్లేందుకు మరింత ఆలస్యం అవుతోంది. మహిళా ప్రయాణికులు పెరిగినప్పటికీ ఆర్‌టిసి బస్సులు పెంచకపోవడంతో స్కూల్ విద్యార్థులు, పురుషులు ప్రయాణించేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలంతా ఆటోలను వదిలి బస్సు కోసం చూడటంతో పాటు బస్సుల్లో అధిక శాతం వారే ప్రయాణించడంతో ఇటు విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్‌టిసి అధికారులు విద్యార్థులను దృష్టిలో ఉంచు కొని స్కూలు కళాశాల సమయాల్లో ఉదయం, సాయంత్రం అదనపు బస్సులు ప్రత్యేకించి విద్యార్థుల కోసం నడిపితే బాగుంటుందనీ పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

కిక్కిరిసిన బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు(ఫైల్)

సర్పంచ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

ఘనంగా సర్పంచ్ చిరంజీవి పుట్టినరోజు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అనాతవరం గ్రామ సర్పంచ్ మిమ్మితి చిరంజీవి పుట్టినరోజు వేడుకలు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనాతవరం పంచాయతీ పరిధిలోని సర్పంచ్ స్వగృహంలో జరిగిన వేడుకల్లో భాగంగా పలువురు పాల్గొని చిరంజీవికి బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించారు. అనంతరం చిరంజీవి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిరంజీవి మరిన్ని పుట్టినరోజు రోజు వేడుకలు జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చప్పిడి వర ప్రసాద్, పెరిచర్ల సురేష్ రాజు, దంగేటి పండు, మునికోటి బాబీ, సఖిలే వదంకటేశ్వర రావు, పెయ్యల వెంకట్ ట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర అనే అంశంపై ఆదివారం మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి నిర్వాహకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల స్థాయిలో9, 10తరగతుల 13 హైస్కూల్స్‌కు చెందిన విద్యార్థులు 40 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు నగదు బహుమతులు తోపాటు ఆరు కన్సో లేషన్ బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కారుపల్లి కళ్యాణ్ బాబు, ప్రధాన కార్యదర్శి సాధనాల సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి గేడ్డం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగరలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 25 నుంచి ప్రారంభంకానున్నట్లు ఆలయ ఇఒ ఎం.శ్రీదేవి ఆదివారం తెలిపారు. ఈ నెల 30వతేదీ వరకూ ఉత్సవాలు నిర్వహిస్తారు.

పొడగట్లపల్లి ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు

ఎవిఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం: ఎంఎల్ఎ

ప్రజాశక్తి - రావులపాలెం

ఎవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు అభినందనీయ మని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం పొడగట్లపల్లి ఉప్పలపాటి జానకీయమ్మ అన్నదాన సత్రంలో ఎవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లం వరప్రసాద్ ఆత్రేయపురం వారి ఆధ్వర్యంలో పి4 ఇనిషియేటివ్ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ ప్రారంబించారు. రావులపాలెం కెకె ట్రస్ట్ వైద్యులు గులాబ్ ఖాసీం ఖాన్, రాజమండ్రి బుద్ధుడు హాస్పిటల్ వైద్యులు సజ్జా శ్వేత వారి బృందంతో కలసి110 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే 15 మందిని ఉచితంగా కంటి ఆపరేషన్ చేసేందుకు రాజమహేంద్రవరం బుద్ధుడు హాస్పిటల్‌కు తీసువెళ్లారు. ట్రస్టు సభ్యులు విజయ్, మౌనిక, సతీష్, రాజు, ప్రవీణ్ ఉచిత వైద్య సేవా శిబిరానికి వచ్చిన వారికి సేవలు అందించారు. ఉప్పలపాటి జానకియమ్మ అన్నదాన సత్రం చైర్మన్ గోపిశెట్టి సత్తిపండు, ఇఒ మీసాల రాధాకృష్ణ వైద్య బృందానికి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు అల్లూరి పెద కృష్ణంరాజు, ఎంపిటిసి సభ్యులు సఖినాల నాగజ్యోతి గణపతి, ఎస్ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు, నాయకులు బండారు శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందజేస్తున్న వాసంశెట్టి సత్యం

అగ్ని ప్రమాద బాధితులకు రూ.20 వేల సాయం

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని పాతకోటలో ఈ నెల 22న జరిగిన అగ్ని ప్రమాదంలో గంగుమళ్ల ధర్మయ్య తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ధర్మయ్య కుటుంబం కట్టుబట్టలతో మిగిలారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన తండ్రి సత్యంకు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. దీంతో ఆదివారం బాధిత కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం రూ.20 వేల సాయం, నిత్యావసరాలు బియ్యం, కూరగాయలు, దుస్తులు అందించారు. గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయించి, నూతన గృహం నిర్మించుకునేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కష్టంలో ఉన్న తమకు ఆర్థికంగా సహాయం అందించిన మంత్రి సుభాష్‌కు, సత్యంకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల బాలాజీ అన్నదాన ట్రస్ట్‌కు విరాళాలు

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి ఆలయంలో అన్నదానట్రస్ట్‌కు దాతలు ఆదివారం విరాళాలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన నీలాద్రి ప్రొడక్షన్ ప్రయివేటు లిమిటెడ్ కె.కృష్ణ, వారి కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించుకు న్నారు. అనంతరం శ్రీ స్వామివారి అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.50వేలు విరాళంగా సమర్పించారు. యలమంచిలి మండలం లంకపాలెంకు చెందిన పసులూరి సూర్యనారాయణ మూర్తి, నాగ వెంకట గనేశ్వరి ధనలక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదాన ట్రస్ట్‌కు రూ.10 వేలు విరాళంగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటం అందజేశారు.

దాతకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న చక్రి

బౌద్ధ స్థూప ప్రచార రథ యాత్ర

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అనాతవరం మహిపాల చెరువు, ముమ్మిడివరం, ఠానేలంక, పళ్ళ వారి పాలెం, లంక ఆఫ్ ఠానేలంక, గురజాపు లంక తదితర గ్రామాల్లో అదుర్రు ప్రాచీన బౌద్ధ స్థూప ప్రచార రథ యాత్ర ఆదివారం కొనసాగింది. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు కెవివి.సత్యనారాయణ, బి.బాబు రాజేంద్ర ప్రసాద్, ఎం.వెంకట్రావ్, పి.సుధీర్, కవి, వై.సురేష్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ, శిశు సంక్షేమానికి కృషి

ప్రజాశక్తితో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ చెరుకూరి లక్ష్మి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లాలో స్త్రీ,శిశు సంక్షేమానికి ప్రత్యేక కృషి జరుపుతున్నామని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన పౌష్టికాహారం అందించి, వారిని ఆరోగ్యంగా ఉంచాలన్నదే ప్రభుత్వ ఆశయమని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ చెరుకూరి లక్ష్మి అన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్లు, పాలు వంటి పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందిస్తున్నామన్నారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలను వెల్లడించారు.

మీ ఉద్యోగ ప్రస్థానం వివరించండి..?

2008కి ముందు వివిధ శాఖల్లో పని చేసిన అనుభవం ఉంది. ఆ తర్వాత 2008లో సిడిపిఒగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త పేటలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో తిరిగి ఉద్యోగ ప్రస్తానం ప్రారంభించాను. అక్కడ సిడిపిఒగా 6 నెలలు పని చేసిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో సిడిపిఒగా పని చేశాను. అక్కడి నుంచి తూర్పుగోదావరి జిల్లా రంగంపేటకు బదిలీపై 2015 జూన్‌లో రాగా అక్కడ 6 సంవత్సరాలు విధులు నిర్వర్తించాను. అక్కడి నుంచి ఏజెన్సీ ప్రాంతం కె.గంగవరంలో 3 సంవత్సరాలు పని చేసి గతేడాది రాజానగరం బదిలీ అయ్యి తూర్పు గోదావరి జిల్లా పీడీగా 2 నెలలు పని చేసి మూడు నెలల క్రితం కాకినాడ జిల్లా పీడీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

జిల్లాలో ఎన్ని కేంద్రాలున్నాయి.?

కాకినాడ జిల్లాలో 10 ప్రాజెక్టుల పరిధిలో 1986 మెయిన్, మినీ అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. అన్ని కేంద్రాల్లోనూ 1.38 లక్షల మంది పిల్లలు, 11,518 మంది బాలింతలు, 13,134 మంది గర్భిణులు ఉన్నారు. సుమారు 3,500 మంది టీచర్లు, వర్కర్లు పని చేస్తున్నారు. ఈ కేంద్రాల పరిధిలో ఉన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు బియ్యం, కందిపప్పు, ఆయిల్, చోడి పిండి, ఖర్జూరం, అటుకులు, బెల్లం, వేరుశెనగ చిక్కీలను ప్రభుత్వం పౌష్టికాహారంగా అందజేస్తుంది. పిల్లలకు బాల సంజీవిని కిట్లు, గుడ్లు, పాలు సరఫరా అవుతున్నాయి.

అందిస్తున్న సేవలు ఏమిటి.?

గర్భిణులు, బాలింతలకు బాల సంజీవని పేరుతో ఎండు ఖర్జూరం, వేరుశనగ అచ్చులు, రాగి పిండి, బెల్లం తదితర వస్తువులను పంపిణీ చేస్తున్నాం. కేంద్రంలో నమోదైన ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు బాలామృతం అందిస్తున్నాం. గర్భిణులకు సీమంతాలు నిర్వహించడం, పిల్లలకు

అన్నప్రాసన చేయించడం, పోషణ వేడుకలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసాం. లబ్ధిదారులు, చిన్నారులు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేద్రాలకు వచ్చి పోషకాహారాన్ని తీసుకోవాలి. వారిని చైతన్యం చేయడమే వీటి ముఖ్య లక్ష్యం.

ఖాళీల భర్తీని ఎప్పుడు చేస్తారు.?

కాకినాడ జిల్లాలో ఇంకా 3 అంగన్‌వాడీ పోస్టులు, 57 మంది ఆయాలు, 2 మినీ అంగన్‌వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను డిసెంబర్ నెలలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేస్తాం.

కేంద్రాల తనిఖీలు ఎలా జరుగుతున్నాయి.?

వారానికి 3 సార్లు అన్ని ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నాం. సమయపాలన పాటించడం లేదని మా దృష్టికి వచ్చిన చోట ఆవగాహన కల్పిస్తున్నాం. నెలనెలా నిర్వహించే సమావేశంలోనూ హెచ్చరిస్తున్నాం. అప్పటికీ మారకపోతే చర్యలకు ఉపక్రమిస్తాం. ఆహారం సమయానికి పెట్టని చోట్లా, నిల్వ ఆహారం పెట్టినట్లు మా దృష్టికి వచ్చినా చర్యలు తీసుకుంటున్నాం.

అర్హులందరికీ లబ్ధి చేకూర్చేలా చర్యలు.?

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీకి వెళ్లినప్పుడు ఆ కేంద్రాల పరిధిలోని లబ్ధిదారులను విచారిస్తున్నాం. ఎవరికైనా అందలేదని తెలిస్తే తగిన చర్యలు తీసుకుంటున్నాం. చాలా చోట్ల పౌష్టికాహారాన్ని ఇంటికి ఇవ్వాలని అడుగుతున్నారు. ఇది సరైంది కాదు. లబ్దిదారులు కూడా సహకరించాలి. అర్హులందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటున్నాం.

చిన్నారుల విద్యాభివృద్ధికి ఎటువంటి చర్యలు..?

అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం మాత్రమే పెడతారన్న భావనలో తల్లిదండ్రులు ఉన్నారు. దీంతో వారు పిల్లలను ఆ సమయానికి పంపడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. అక్కడ పూర్వ ప్రాథమిక విద్యాబోధన ఉందనే విషయాన్ని వారు గుర్తించేలా మా కార్యకర్తలతో క్షేత్రస్థాయిలో ప్రచారం చేయిస్తున్నాం. దీని ద్వారా పిల్లల హాజరును పెంచడానికి చర్యలు చేపడతాం. ఆట, పాటలతో ఒత్తిడి లేకుండా పాఠాలు చెప్తూ వారిలో శారీరక, మానసిక అభివృద్ధికి వారికి తగిన జ్ఞానాన్ని పెంపొందిస్తున్నాం. ప్రతి కేంద్రంలోనూ బేబీ టాయిలెట్స్‌ను ఆడ, మగ పిల్లలకు వేర్వేరుగా ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

అద్దె కేంద్రాల్లో సౌకర్యాలు ఎలా..?

అద్దె భవనాలకు ఇచ్చే అద్దె కూడా పెరిగింది. అయితే వాటిలో సౌకర్యాలు మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నాం. వాటిలో తప్పకుండా విద్యుత్, నీరు, మరుగుదొడ్ల సదుపాయం ఉండాలి. అవి లేని భవనాలు ఉంటే వాటిని మార్చుకునేలా ఆ కేంద్రాల కార్యకర్తలకు సూచిస్తాం.

గ్రోత్ మానటిరింగ్ కార్యక్రమం కొనసాగుతుందా.?

పిల్లల బరువు, ఎత్తు కొలిచే కార్యక్రమమే గ్రోత్ మానిటరింగ్ అంటారు. ప్రతి నెల అన్ని ప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పిల్లల ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు స్థానిక ఆరోగ్య కార్యకర్తలకు తల్లిదండ్రులకు తెలియజేసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నాం.

నేరాలు ఘోరాలు

సముద్రంలో యువకుని గల్లంతు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

క్రికెట్ ఆడటానికి ఆదివారం సముద్ర తీరానికి స్నేహితులతో కలసి వెళ్లిన ఒక యువకుడు సముద్రంలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. సఖినేటిపల్లి మండలంలో మోరి గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇవి.. మోరి గ్రామానికి చెందిన తెన్నేటి మహిమ రాజు(బబ్లు)(14) మలికిపురం మండలం చింతలమోరి బీచ్‌కు తన మిగిలిన ముగ్గురు స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడేందుకు వెళ్లాడు. అయితే క్రికెట్ ఆడేందుకు నలుగురు మాత్రమే ఉన్నారు. దీంతో క్రికెట్ ఆడేందుకు సరిపడిన మంది లేకపోవడంతో వారు సముద్ర స్నానానికి వెళ్లారు. వీరిలో మహిమారాజు గల్లంత య్యాడు. మిగిలిని యువకులు మహిమరాజుకుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. యువకుడి కుటుంబసభ్యులు మలికి పురం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన మహిమ రాజు 9వ తరగతి చదువుతున్నాడు. ఇతని తండ్రి స్థానికంగా చికెన్ షాపులో పనిచేస్తాడు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - కె.గంగవరం

కె.గంగవరం మండలంలోని అద్దంపల్లిలో యువతి అదృశ్యంపై ఆమె తండ్రి పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. గ్రామానికి చెందిన రామేశ్వరపు త్రివేణి ఈనెల 21న రాత్రి సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి రెండు రోజులు పాటు వెతికినా ఆచూకీ లభించలేదు. ఆమె తండ్రి జానకిరామయ్య కె.గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా దర్యాప్తు చేస్తున్నారు. యువతి ఆచూకీ లభిస్తే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట, గొల్లప్రోలు

.జగ్గంపేట జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరోక వ్యక్తి గాయాలపాలయ్యాడు. మండలంలోని మల్లిపాక గ్రామానికి చెందిన కాపావరపు నూకపతి (56) స్కూటీపై జగ్గంపేట వెళుడగా అదే వైపు వెళ్తున్న కిర్లంపూడి మండలం గేద్దనాపల్లికి చెందిన వ్యక్తి బైక్‌పై వెళ్తూ ఢీకొట్టాడు. దీంతో నూకపతి తలకు బలమైన గాయమై అపస్మారక స్థితికి చేరుకోగా, ఢీకొట్టిన వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. తలకు గాయమైన వ్యక్తిని స్థానికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గండేపల్లి మండలం జెడ్. రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ రఘునాథరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే గొల్లప్రోలు శివారు జాతీయ రహదారిలోని వై జంక్షన్ వద్ద ఎపిఎస్ఆర్‌టిసి బస్సు రోడ్డు దాటుతుండగా మోటార్ సైకిల్‌పై కత్తిపూడి నుంచి పిఠాపురం వెళుతున్న ద్విచక్రవాహనదారుడు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఉండ్రు కృష్ణారావు(40) అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్‌పై వెనక కూర్చున్న గంధం శ్రీను గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు పిఠాపురం మండలం నర్సింగపురానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కేసు నమోదు

ప్రజాశక్తి - జగ్గంపేట

డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆదివారం జగ్గంపేట శివారు గోకవరం వెళ్లే రోడ్డులో ఎస్ఐ రఘునాథరావు తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.అలాగే ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను వినియోగించాలని సూచించారు. వెనక కూర్చున్న వ్యక్తులు సైతం హెల్మెట్‌ను వాడాలన్నారు.

బైకును కారు ఢీకొని ఒకరి మృతి

ప్రజాశక్తి - పెరవలి

ముక్కామలకు చెందిన కౌరు సత్యనారాయణ, బాలం గోవింద్ రవళి స్పిన్నింగ్ మిల్ వద్ద బైకుపై వెళుతుండగా కారు వెనకవైపు నుంచి ఢీకొట్టింది. ఇద్దరూ ప్రమాదంలో గాయపడ్డారు. వీరిని తణుకు ప్రభుత్వాసుపత్రి తరలిస్తుండగా కౌరు సత్యనారాయణ(38) మృతి చెందాడు, గోవిందును తణుకులోని నిమ్మగడ్డ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

ఆటోను ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - చాగల్లు

ఆటోను బైకును ఢీకొని ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. చాగల్లు గ్రామ శివారు కుమార్ దాబా వద్ద ఆదివారం ఉకాటకోటేశ్వరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన కుటుంబ సభ్యులతో బైకుపై వెళుతుండగా ఆటోను ఢీకొన్నాడు. బైకు నడుపుతున్న వ్యక్తికి కాలు విరిగింది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా వారు గాయాలైన వారిని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రి తరలించాలని తెలిపారు.

చోరీ కేసుల్లో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - గోకవరం

గోకవరం శివారు గంగాలమ్మ ఆలయం లోని అమ్మవారి వెండి నగలు చోరీ, కొత్తపల్లి శివాల యంలో చోరీకి పాల్పడిన వారిని అరెస్టు చేసినట్టు గోకవరం ఎస్ఐ వి.ఎన్.వి.పవన్‌కుమార్ తెలిపారు. అల్లూరి జిల్లా ఎటపాకకు చెందిన పేరాల నరసింహా రావు, గుండి జగదీష్‌ను అదుపులోనికి తీసుకుని వారివద్ద నుంచి 12 గ్రాముల బంగారం, శతమానాలు, కేజీ వెండి వస్తువులు, ఒక ఆటో, బైకు, రూ.2 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు గోకవ రంతో పాటు రాజమహేంద్రవరం, రాజానగరం, రంప చోడవరంలో పలు నేరాలు చేసినట్లు వెల్లడించారు.

ఘనంగా సత్యసాయి జయంతి

ప్రజాశక్తి - అమలాపురం

మాట్లాడుతున్నకలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

స్థానిక మహిపాల్‌వీధిలోని సత్యసాయి సేవా మందిరంలో సత్యసాయి బాబా శత జయంతిని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ శతజయంతి ఉత్సవాలను ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శతజయంతి ఉత్సవాలను అన్ని కార్యాలయాలలో అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. సత్యసాయి ట్రస్ట్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు సత్యసాయి కార్యక్రమంలో ఆర్‌డిఒ కొత్త మాధవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు, తహశీల్దార్ దివాకర్, సేవా మందిరం కన్వీనర్ ఎన్. సుబ్బారావు, సమితి సభ్యులు పాల్గొన్నారు. స్థానిక కలెక్టరేట్ నందు సత్య సాయిబాబా చిత్రపటానికి అధికారులు పూలమాలల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, డిఆర్ఒ కె.మాధవి, ఎఒ కాశీ విశ్వేశ్వరరావు, సిబ్బంది రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.

బేసిక్ మెడికల్ ప్రొవైడర్ల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రజల ఆరోగ్య విషయంలో వినూత్న వరవడితో బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం-2 సమీపంలో ఆ సంఘానికి శాశ్వత భవనం నిర్మాణం కోసం ఆయన భూమి పూజ చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు వివి.కృష్ణరావ్ తన వంతుగా రూ.10,116 అందజేశారని సంఘసభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి సిరికి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులు వైఎస్ఎన్.మూర్తి, బర్రె నరసింహమూర్తి, రాష్ట్ర గౌరవ సలహాదారు ఆర్.శ్యాంకుమార్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఎస్.మురళీధర్, కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ మార్గదర్శకులు

ప్రజాశక్తి - ఆలమూరు

ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరులో నూతనంగా నిర్మించిన ఎస్‌టియు విద్యా భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం ఆయన హాజరయ్యారు. ఎస్‌టియు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ మాదే రాజగోపాల్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను ఎంఎల్ఎ బండారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం నేతలు పాల్గొన్నారు.

బాధితునికి రమణారావు సాయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రూ.10 వేల చెక్కు అందిస్తున్న రమణారావు

బాధితునికి వైద్యం నిమిత్తం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. గోపవరానికి చెందిన కుంచే బాలాజీరావు కాలికి గాయమైంది. ఆయన ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద ఉంటున్నాడు. బాధితుడు బాలాజీ రావును కుంచే రమణారావు పరామర్శించారు. బాధితుని వైద్యం నిమిత్తం రూ.10 వేల చెక్కును రమణారావు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రమణారావుకు బాలాజీ, అతని కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సాధనాల శ్రీను, నక్కా సంపత్ కుమార్, నేరేడుమిల్లి శ్రీను, గంటా లక్ష్మీ ప్రసాద్, కుంచే బాబులు, విష్ణు,శేఖర్,చినబాబు, తాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులు ఇలా.. ప్రయాణించేదెలా ?

- ఛిద్రమైన రహదారులు
- ప్రయాణికులకు తప్పని అవస్థ
- మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఇటీవల కురిసిన భారీ వర్షాలు మొంథా తుపాను ప్రభావంతో పలు ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయి. వీటిపై ప్రయాణించాలంటే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంల లేదు. వాటిలో ముఖ్యమైన రోడ్లు కోటిపల్లి ఏటిగట్టు రోడ్డు.

కాలువలోకి కుంగిన ఎర్ర పోతవరం వద్ద ద్రాక్షారామం-యానాం రోడ్డు

గోదావరి పొడవునా రావులపాలెం నుండి కోరుమిల్లి, కోటిపల్లి, మసకపల్లి, పిల్లంక మీదగా యానం వరకు ఉన్న ఏటిగట్టు రోడ్డు పూర్తిగా పాడై రాత్రి సమయంలో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సుమారు 45 కిలోమీటర్లు పొడవు ఉండే ఈ ఏటిగట్టు రోడ్డు పై రావులపాలెం నుంచి యానాం చేరుకునే ప్రయాణికులకు దగ్గర దారి కావడంతో అదిక శాతం మంది ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణిస్తారు. ఒకవైపు గోదావరి మరో వైపు పంట కాలువ ఉన్న ఈ ఏటిగట్టు రోడ్డు పై ఏ ప్రమాదం జరిగిన ఇటు గోదావరిలో గాని ఆటో పంటకాలలో గాని ప్రయాణికులు పడిపోతున్నారు. ఈ రోడ్డు ఆధునీకరణకు పలుమార్లు ప్రతిపాదనలు పంపినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో నేటికీ అభివృద్ధికి నోచుకోలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుపానుతో గోతులు మరింత పెద్ద పెద్దగా తయారై ప్రమాదాలకు నిలయంగా మారాయి. దీనికి తోడు ఇసుక ర్యాంపులు నుంచి వచ్చే భారీ లారీలు, ఏటికొట్టు రోడ్డుపై ప్రయాణించడంతో రోడ్డు మరింత పాడైంది. ఈ రోడ్డుకు కనీస మరమ్మతులు జరిపించాలని ఏటిగట్టు పరివాహ ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు. అదేవిధంగా ద్రాక్షారామం నుంచి యానాం వెళ్లే మెయిన్ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు పాడయింది. ఎర్ర పోతవరం నుండి బాలాంతరం మధ్యలో రోడ్డు కాలువ వైపు పొంగిపోయి రాత్రి సమయంలో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గొప్పు రేవు వంతెన వద్ద రోడ్డు మరింత ప్రమాదకరంగా మారింది. ఈ మెయిన్ రోడ్డు సుమారు 18 కిలోమీటర్లు పొడవుంటుంది. ఇక కోలంక వద్ద రోడ్డు ఆధునికీకరించినప్పటికీ ఏమాత్రం వర్షం వచ్చినా రోడ్డుపై వర్షం నిలిచిపోయి ప్రయాణికులకు నిత్యం అసౌకర్యం గా ఉంటుంది. ఈ రోడ్డు గతంలో మరమ్మతులు చేసినప్పటికీ వర్షాలకు తుపానులకు మళ్లీ పాడయింది. రామచంద్రపురం నుంచి యానాం వెళ్లే ప్రయాణికులకు ఇదే ప్రధాన రహదారి దీంతో ఈ రోడ్లో నిత్యం రద్దీ ఉంటుంది. ఈ రోడ్డున వెంటనే ఆధునికీకరించాలని రామచంద్రపురం ద్రాక్షారామం, యానాం పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. దీంతోపాటుగా కపిలేశ్వరపురం నుంచి మండపేట వెళ్లే మెయిన్ రోడ్డు చాలా ఏళ్లుగా శిథిలావస్థకు చేరుకుంది. ఈ రోడ్డు కె.గంగవరం మండలంలోని పలు గ్రామాల నుంచి అంగర కపిలేశ్వరపురం మండపేట చేరుకునేందుకు ఏకైక మార్గంగా ఉంది ఈ రోడ్డు ఆధునికీకరించాలని ఆయా పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

నడిచేందుకు కూడా వీలులేని వెల్ల - ద్రాక్షారామం రోడ్డు

వెల్ల గ్రామం నుంచి ద్రాక్షారం వచ్చే పంచాయతీరాజ్ రోడ్డు గత పది సంవత్సరాలుగా పాడై ఉంది. కనీసం మరమ్మతులకు నోచుకోలేని ఈ రోడ్లో కాలినడకని కూడా ప్రయాణం కొనసాగించలేని పరిస్థితి నెలకొని ఉంది. వర్షం వస్తే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే. వెల్ల గ్రామం నుంచి సుమారు 6 కిలోమీటర్లు పొడవన్న ఈ మెయిన్ రోడ్డు ఇప్పటివరకు మరమ్మతులు నోచుకోలేదు. మే నెలలో ఈ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. నేటికీ ఏడు నెలలు కావస్తున్న ఈ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఈ రోడ్లో ప్రయాణం చేసే ప్రయాణికులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డును వెంటనే ఆధునికరించాలని వెల్ల, ఆదివారం పేట, వెల్లసావరం, ద్రాక్షారామం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

గోతులుపడిన కోటిపల్లి రావులపాలెం - యానాం ఏటిగట్టు రోడ్డు

నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తాం

రామచంద్రపురం నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫానులకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు నిమిత్తం ఎస్టిమేట్లు సిద్ధం చేసి పంపించామని ఆర్ అండ్ బి డి టీవీఎస్ సూర్యనారాయణ ప్రజాశక్తికి తెలిపారు. ఏటిగట్టు రోడ్డుకు ఏటిగట్టు రోడ్డుకు రూ.10 కోట్లతో మరమ్మతు పనులకు ఎస్టిమేట్లు పంపించామని, మిగిలిన రోడ్లకు రు ఆరు కోట్లతో మరమ్మతులు చేపట్టవలసి ఉందన్నారు వీటన్నిటికీ నిధులు మంజూరైన తర్వాత పనులు మొదలు పెడతామని ఆయన ప్రజాశక్తి వివరించారు.

ఐక్యతతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆసాదు అర్చకులంతా ఐక్యతతో ముందుకు సాగాలని రాష్ట్ర ఆసాదుల అర్చక సంఘం అధ్యక్షులు సూరంపూడి కామేష్ పిలుపునిచ్చారు. ఆదివారం చింతలూరులో రాష్ట్ర ఆసాదుల అర్చక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఆసాదు అర్చకులకు ఎక్కడ ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి అందరూ కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయవాది పొట్ల సురేష్ మాట్లాడుతూ ఆసాదులందరూ సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమంలో లేగా వెంకటస్వామి, గుమ్మ లూరి రవి కుమార్, లేగా వీరబాబు, వీర రాఘవులు, శ్రీనివాసరావు, లేగా లక్ష్మణరావు, గొల్లపిల్లి వెంకటరమణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అసెంబ్లీకి జెస్సికా ఎంపిక

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26న అమరావతి అసెంబ్లీ ఆవరణలో నిర్వహిస్తున్న విద్యార్థుల అసెంబ్లీకి గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని నేతల జెస్సికా ఎంపికైంది.ఈ విద్యార్థుల అసెంబ్లీ లో 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను విద్యాశాఖ ఎంపిక చేసింది. విద్యార్థుల అసెంబ్లీ కార్యక్రమానికి నియోజకవర్గ నుంచి ఎంపికైన విద్యార్థిని నేతల జెస్సికాను ఆదివారం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అభినందించారు. విద్యార్థినికి పుష్పగుచ్చం అందజేసి విద్యార్థుల అసెంబ్లీ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం,జి. కనకదుర్గ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా జనసేన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. నగర పంచాయతి పరిధిలోని క్రాపచింతలపూడికి చెందిన మాదాల వెంకటేశ్వరరావు, అనాతవరానికి చెందిన కొండమంచిలి సత్యనారాయణ, ఐ.పోలవరం లోని టి.కొత్తపల్లికి చెందిన వాసంశెట్టి రాఘవులు ఇటీవల ప్రమాదవశాత్తు మతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు మంగళగిరి పద్మావతి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఎంఎల్‌సి, పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చేతులు మీదుగా రూ. ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మదాల శ్రీధర్, సవరపు వెంకట్, వలవల శ్రీనివాసరావు, సవరపు ప్రసాద్, రామాయణం రాజు, ఉద్దీశ నాగబాబు, గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో టిడిపి నేత బాబీ మృతి

ప్రజాశక్తి - కాట్రేనికోన

సీనియర్ టిడిపి నాయకుడు ఈదరపల్లి వీర లక్ష్మీ నరసింహ రాజు (బాబి) (59) గుండె పోటుతో ఆదివారం మరణించారు. ఆదివారం ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎంపీ హరీష్ కాట్రేనికోనలోని బాబి పార్థివదేహాన్ని సందర్శిం చి నివాళు లర్పించారు. వారి వెంట మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, పిఎస్ఎన్.రాజు, నడింపల్లి సుబ్బరాజు, చెల్లి సురేష్, ఎస్‌విఎస్.రవి వర్మ, అశోక్ తదితరులు ఉన్నారు.

జంగా ప్రసాద్‌ను సత్కరిస్తున్న బుల్లియ్య

మండల ఎస్‌సి సెల్ మాజీ ప్రధాన కార్యదర్శికి సత్కారం

ప్రజాశక్తి - అయినవిల్లి

నేదునూరు గ్రామానికి చెందిన అయినవిల్లి మండల ఎస్‌సి సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి జంగా ప్రసాద్ ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు, ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. జ్ఞాపికగా స్టీలు బిందె బహూకరించారు. బుల్లియ్య మాట్లాడుతూ ప్రసాద్ భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలందించాలన్నారు. కార్యక్రమంలో అయినవిల్లి మండల టిడిపి ఐటిడిపి మాజీ అధ్యక్షుడు కాగిత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

. భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ తరచూ భార్యను వేధిస్తున్న భర్తపై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలు ఇవి.. లొల్ల గ్రామానికి చెందిన చాపల సూర్యవేణికి ఆలమూరు మండలం మూలస్థానం గ్రామానికి చెందిన చాపల రవికుమార్‌తో 2013లో వివాహం అయింది. వీరికి సంతానం లేరు. ఇటీవల కాలంలో రవికుమార్ చెడు వ్యసనాలకు బానిసై అదనపు కట్నం తేవాలంటే తరచూ భార్యను వేధిస్తున్నాడు. భర్త వేధింపులు భరించలేక సూర్య వేణి ఆదివారం పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. వెలిచేరు గ్రామానికి చెందిన వానపల్లి హేమ లక్ష్మీ భార్గవికి గతంలో వివాహమైంది. కొద్ది కాలానికి భార్యాభర్తల మధ్య గొడవల రావడంతో వారు విడిపోయారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరానికి చెందిన తిమ్మిరి దుర్గాప్రసాద్‌ను హేమలక్ష్మీభార్గవి వివాహం చేసుకునేందుకు ఇరు కుటుంబాల సభ్యులతో పెద్దల సమక్షంలో వివాహం నిశ్చయించుకున్నారు. పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చేసరికి దుర్గాప్రసాద్ నన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడంటూ ఆదివారం హేమలక్ష్మీ భార్గవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు.

జూనియర్ వెటర్నరీ వైద్యుల సమావేశం

ప్రజాశక్తి - రావులపాలెం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జూనియర్ వెటర్నరీ వైద్యుల అసోసియేషన్ సమావేశం రాష్ట్ర చైర్మన్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర చైర్మన్ బి.సేవానాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం లో కొత్తపేట తాలుకా యూనిట్ అధ్యక్షులు ఏపుగంటి సురేష్, పూర్వపు అధ్యక్షులు కొవ్వూరి ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL
SENIOR CIVIL JUDGE AT KAKINADA
A.S.No.34 / 2024

Between:
Polisetti Venkata Srinivasa Rao ...Appellant
and
Alapati Ratnaji ...Respondent

To: Respondent:
Alapati Ratnaji, W/o. Nageswara Rao, Hindu, Housewife, age 55 years, D.No. 4-51/3A, Near Uma Manovikasa Kendram, Rayudupalem, Kakinada Rural.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.03-12-2025 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఏలూరి సుబ్రహ్మణ్యం
V.S.M.రాజు
అడ్వకేట్స్, డో.నెం.27-5-13, బుద్దవరపువారి వీధి
కాకినాడ, సెల్: 9848333171

మహారాజశ్రీ అమలాపురం సివిలు జడ్జి
(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.5/2011, O.S.No. 82/2007

Between:-
1. కొడవటి సూర్యలక్ష్మి (డైడ్)
2. బోళ్ళ సునీత
3. గారపాటి ఉమాకళ్యాణి
4. పాలచర్ల శాంతి కుమారి ...D.H.R.s

And

1. సత్తి అలివేణి (డైడ్)
2. సత్తి సాయిబాబు (డైడ్)
3. సత్తి శ్రీను ప్రసాద్, 40సం॥లు, తండ్రి.చిన్నయ్య, తొత్తరమూడి, అయినవిల్లి మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
4. కలిగినీడి పద్మావతి, 45సం॥లు,భర్త వెంకన్నబాబు, బోడసకుర్రు, అల్లవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
5. సత్తి మీనాక్షి భర్త (లేట్) సాయిబాబు,C/o.తోరం సత్యవతి, డోర్‌నెం.70-16-238, నియర్ ఆంజనేయస్వామి టెంపుల్, న్యూలైఫ్ గెస్ట్‌హౌస్, గొడారిగుంట, కాకినాడ.
6. సత్తి తరుణ్ కుమార్ తండ్రి(లేట్) సాయిబాబు, C/o.తోరం సత్యవతి, డోర్‌నెం.70-16-238, Near ఆంజనేయస్వామి టెంపుల్, న్యూలైఫ్ గెస్ట్‌హౌస్, గొడారిగుంట, కాకినాడ.
7. పోలిశెట్టి విజయాంబిక, భర్త బాబీ, C/o.తోరం సత్యవతి, -do- -do- ...రెస్పాండెంట్లు / JDRs

వేలం ప్రకటన

దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్లు / JDR ల సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వున్నటువంటి E.P. షెడ్యూలు స్థిరాస్తి ది.08-12-2025 సం॥రం తేదీని ఉదయం 10.30ని॥ల నుండి పైన తెల్పిన వారి కోర్టులో వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొన దలచిన వారు పైన తెల్పిన కోర్టు వారి యెదుట పైన తెల్పిన తేదీని హాజరై D.H.R అడ్వకేట్ వార్ని గాని కోర్టు అమీనా వార్ని గాని సంప్రదించి పాట షరతులు తెలుసుకోవలెను.

షెడ్యూలు

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా (పూర్వపు తూర్పుగోదావరిజిల్లా) అయినవిల్లి మండలం, తొత్తరపూడి గ్రామం, గ్రామ పంచాయితీ రి.స.నెం.174/5రు లో పూరా య.1-58ట్లులో య.0-20ట్లు మరియు డోర్‌నెం. 2-126 డాబాయిల్లుకు హద్దులు.
తూర్పు : కుప్పాల శేఖర్ గారి భూమి
దక్షిణం : JDR తాలూకు మిగతా భూమి
పడమర : కొడవటి సుబ్బారావు గారి భూమి
ఉత్తరం : రోడ్డు
యిందలి నానాఫల వృక్షములు, యాజిమెంటు హక్కులతో
D.H.R విలువ : రు.1,50,000/-
అమీనా విలువ : రు.2,60,000/-

నల్లా రవిప్రసాద్
అడ్వకేట్, అమలాపురం
సెల్.9866478976
అమలాపురం
ది.21-11-2025